విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, నవంబరు 2025

పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై నూరు సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమమని, డిసెంబర్ 10వ తేదీన అనంతపురంలో జరుగు శత వసంతాల వేడుకల సందర్భంగా పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పిలుపునిచ్చారు. గురువారం కళ్యాణదుర్గం సీపీఐ కార్యలయంలో సీనియర్ నాయకులు బి.కే గోపాల్ అధ్యక్షతన పార్టీ కార్యదర్శులు సహాయ కార్యదర్శిలు ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 10న అనంతపురంలోని లలిత కళాపరిషత్తులో జరుగు సీపీఐ ఆవిర్భావ 100 సంవత్సరాల వేడుకలలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ తదితరులు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొంటారు అన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ ,శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు, కుందుర్పి మండల సహాయ కార్యదర్శులు రామదాసు,ఈరన్న, కళ్యాణదుర్గం మండల సహాయ కార్యదర్శులు వెంకటేశులు, శ్రీనివాసులు నాయక్, కంబదూరు మండల సహాయ కార్యదర్శి చిక్కన్న, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం ,వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బి.సలప్ప, మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, కవిత ,పట్టణ సహాయ కార్యదర్శులు బుడెన్, సల్లవుద్దిన్ బ్రహ్మసముద్రం మండల సహాయ కార్యదర్శి రాంబాబు, నాయకులు నాగరాజు ,ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. అపరిశుభ్రతకు కేంద్రాలు

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలో ఖాళీ స్థలాలు గజిబిజిగా పెరిగిన జమ్ము గడ్డి, కంపచెట్లతో నిండిపోవడంతో సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. ముఖ్యంగా పామిడి పట్టణంలోని నెహ్రూ కాలనీలో నివాస గృహాల మధ్య ఉన్న అనేక ఖాళీ ప్రదేశాలు శుభ్రం చేయకపోవడంతో అవి దోమలు, ఈగలు, పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారాయి. దీంతో పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా మారి స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీపీఐ పార్టీ నాయకుడు కె.రహీంకు కాలనీ ప్రజలు తమ సమస్యను తెలిపారు. గురువారం ఆయన నెహ్రూ కాలనీలో పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది దోమల నివారణ పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదని,ఫాగింగ్ పనులు కూడా పేరుకు మాత్రమే చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కాలనీలోని ఖాళీ స్థలాల్లో నియంత్రణ లేకుండా పెరిగిన పిచ్చిమొక్కలు, కంపచెట్లు స్థానికులకు ప్రమాదంగా మారాయని, వాటిని సమయానికి తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. దోమలు, ఈగలు, పందులు పెరగడంతో కాలనీ ప్రజలు తరచూ అనారోగ్యం బారినపడుతున్నారని రహీం అన్నారు. తక్షణమే ఖాళీ స్థలాలను శుభ్రం చేసి, ఫాగింగ్, శానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

సీపీఐ శత జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుందాం

విశాలాంధ్ర-శింగనమల: సీపీఐ శతజయంతి వేడుకలు ఘనంగా జరుపుకుందాం అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ అన్నారు. సీపీఐ శింగనమల నియోజకవర్గ జనరల్ బాడీసమావేశం బుక్కరాయ సముద్రం వాల్మీకి కళ్యాణ మండపంలో గురువారం సీపీఐ బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి బండి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి సి, మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మొట్టమొదటిగా పోరాటం చేసింది సీపీఐ మాత్రమేనన్నారు. డీసెంబర్ 10వతేదీన లలితకళాపరిషత్ లో జరిగే యోధుల కుటుంబాలకు ఆత్మీయసన్మాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున సీపీఐ శ్రేణులు, సానుభూతిపరులు, హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసి డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శింగనమల సీపీఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి టి.నారాయణస్వామి, సీపీఐ శింగనమల నియోజకవర్గం సహాయ కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్,సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శులు, పెద్దయ్య, శింగనమల మండల కార్యదర్శిమధు యాదవ్, నార్పల మండల కార్యదర్శిగంగాధర, సీపీఐ నాయకులుడి. రామాంజనేయులు, ఆనంద్, విటీ,రామాంజనేయులు లక్ష్మీదేవి, లలితమ్మ వెంకట్రాముడు, చిన్న తిరుపతయ్య, చేనేత మధు, బాషా, పెద్ద తిరుపతయ్య కర్ణ చికెన్ భాష ,రామ సుబ్బారెడ్డి, బయన్న, శ్రీనివాసులు, భాష, సీపీఐ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమయానికి వచ్చేనా..!

విశాలాంధ్ర - నార్పల : ఆర్టీసీ బస్సులు వేళలు పాటించకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలలో ఏ సమయంలో ఏ బస్సు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని ప్రజలు తెలిపారు. వస్తే ఒకేసారి రెండు, మూడు బస్సులొస్తాయని, రాకపోతే బస్సుల కోసం నిరీక్షణ తప్పడం లేదని వాపోయారు. ఆర్టీసీ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో చేసేదిలేక ఆటోలో ప్రయాణం కొనసాగిస్తున్నారు. మండల కేంద్రం మీదుగా ఒకేసారి మూడు బస్సులు వెళ్లడంపై ప్రయాణికులు ఆర్టీసీ సమయపాలనపై విమర్శలు చేస్తున్నారు. డ్రైవర్లు సమయపాలన నిర్వహించకపోవడమా, లేక అధికారుల పనితీరు బాగాలేకపోవడమా అనేది చర్చనీయాంశంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో బస్సులు ఆపక తిప్పలు తప్పడం లేదు.ప్రయాణికులకు ఏ ఆపద ఉన్నా బస్సులను ఆపడం లేదు.పట్టించుకోవడం లేదు. బస్సులో సీట్ల కోసం తిప్పలు తప్పడం లేదు. ముందుగా ఎవరు బస్సెక్కి కూర్చుంటే వాళ్ళదే సీటు అన్నట్టు వ్యవరిస్తుంటారు. రష్ ఎక్కువగా ఉన్నట్లయితే బయటినుంచే కిటికీ తెరిచి కర్చీఫ్ గాని, టవల్ గాని సీట్లో వేసి ఆపుకుంటారు. అందులో ఎవరైనా కూర్చుంటే గొడవలు జరిగిన సందర్భాలెన్నో ఉన్నాయి. బస్సులో సీట్లు నిండిపోతే లేడీస్, పిల్లలను ఎత్తుకొని గంటలకొద్దీ నిల్చున్నా సరే ఒక్కరు కూడా కదలరు.సీట్లు దొరకని కారణంగా మహిళల మధ్య గొడవలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో కొట్టుకునే స్థాయికి కూడా వెళ్తున్నారు. ఇప్పటికైనా పలు ప్రాంతాల్లో బస్సులు నిలిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

సాగు నీటిపై రైతులు ఆందోళన చెందవద్దు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని సుబ్బరాయసాగర్ వద్ద ఏర్పడిన గేటు సమస్యపై రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుని గురువారం కలవడం జరిగింది. దీనిపై మంత్రి అత్యవసరంగా చర్యలు తీసుకుంటూ మెరుగైన సాంకేతిక నిపుణులను పంపించి, గేటు రిపేర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. అలాగే కలెక్టర్‌కి కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుట్లూరు మండలానికి శాశ్వత పరిష్కారంగా ఉన్న గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇది నెరవేరితే దాదాపుగా 35 వేల ఎకరాలు సాగుకు నీరు అందించడమే గాక, 15 గ్రామాల శాశ్వత తాగునీటి పరిష్కారం కూడా జరుగుతుందని,త్వరలోనే ఆమోదం తెలిపే విధంగా చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బండారు తెలిపారు. ఈ ప్రక్రియలో కడప హెచ్.ఎల్.సి అధికారులు కూడా తమ పరిధిలో ఉన్నటువంటి అనుమతులు గురించి పరిశీలించడం జరుగుతోందని,ప్రస్తుతం ఏర్పడిన తాత్కాలిక సమస్యను కలెక్టర్ అత్యవసరంగా పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభిస్తారన్నారు. అలాగే గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు ఆమోదం వచ్చే అవకాశం మరింత బలపడింది. ఎంపీఆర్ డ్యామ్ గేట్లు రిపేర్ పనులు 5.25 కోట్ల రూపాయలతో త్వరలోనే ప్రారంభమవుతాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. సుబ్బరాయ సాగర్ నుండి పుట్లూరు, కోమటికుంట్ల,గరుగు చింతలపల్లి చెరువులకు తప్పకుండా నీరు అందేలా చర్యలు జరుగుతున్నాయని, ప్రస్తుతానికి నీరు వృథా కాకుండా 29వ డిస్ట్రిబ్యూటరీ ద్వారా బొప్పేపల్లి వైపు నీటిని మళ్లించాం, ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఇలాగా తాత్కాలిక సమస్యలను పరిష్కరించుకుంటూ శాశ్వతమైనటువంటి పరిష్కారాలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

కల్లుదేవనహాళ్లిలో సీడ్ పంట ధ్వంసం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కల్లుదేవనహాళ్లి గ్రామ శివారులో బుధవారం అర్ధ రాత్రి గుర్తు తెలియని దుండగులు 1ఎకరా జొన్నపంటను కంకికోసి ధ్వంసం చేశారు. బాధితులు గిరి జమ్మ, ఎర్రిస్వామి తెలిపిన వివరాలు మేరకు గిరిజమ్మకు చెందిన 0.92 సెంట్లుతో పాటు మరో మూడు ఎకరాలును కౌలుకు తీసుకోని సీడ్ జొన్నపంటను సాగుచేశారు. గింజలు పట్టే దశలో జొన్నపంటను ఒక ఎకరా వరకు పంట కంకిని కోసారు. ఉదయం పోలంలో వైపు వెళ్లగా పొలం మధ్యతో కంకికోసిన ప్రాతన్ని చూసి షాక్కు గురైనట్లు భాధితులు తెలిపారు. గింజలు పట్టే దశకు చేరిన జొన్నపంటను చూసి రైతులు ఆశలు పెట్టుకున్న సమయంలో నాశనం చేశారని బాధితులు అవేధన వ్యక్తం చేశారు. ఎకరాలకు 18 క్వింటాల్ దిగుబడి వచ్చేది అని దీంతో క్వింటాల్ రూ.4వేలు కంపెని ప్రతినిధులతో ఒప్పందం చేసుకోన్నామని దీంతో దాదాపు రూ.72 వేలు ఆదాయం వచ్చేది అన్నారు. పెట్టుబడి రూ.25 వేలు ఖర్చు చేసామని చెప్పారు.

ఎరువుల దుకాణాలపై ఏడిఏ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తాడిపత్రి: మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు, గిడ్డంగులపై ఏవో ఆంజనేయులు నేతృత్వంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం శ్రీమతి పద్మజా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా మన గ్రోమోరు, శ్రీ సాయి కేశవ ఫెర్టిలైజర్స్, న్యూ అన్నదాత ఫర్టిలైజర్స్, శ్రీ గురుదత్త ఎంటర్ప్రైజెస్లో ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు, అమ్మకాల వివరాలు,గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. శ్రీ సాయి కేశవ ఫెర్టిలైజర్ షాప్ నందు 14-35-14 ఇరిగేషన్ ఉన్నందున స్టాప్ సేల్స్ ఇచ్చారు. అలాగే న్యూ అన్నదాత ఫర్టిలైజర్ షాప్ నందున ఎంఓపి 20 బ్యాగులు వ్యత్యాసం ఉన్నందున స్టాప్ సేల్స్ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ పద్మజా మాట్లాడుతూ దుకాణాల్లో లేబులింగ్ లోపాలు అనుమతి లేకుండా స్టాక్, ధరలో వ్యత్యాసాలు, గడువు ముగిసిన ఎరువుల నిల్వ తేదాలు ఉంటే సంబంధిత వారిపై తగిన చర్యలు తీసుకుంటామని. రైతులకు నాణ్యమైన, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు అందించడమే ముఖ్య లక్ష్యమన్నారు. భవిష్యత్తులో తనిఖీలు నియమితంగా కొనసాగుతాయనీ, రైతులు నాసిరకం, అనుమానాస్పద ఎరువుల విక్రయం గమనించినట్లయితే వెంటనే తాడిపత్రి మండల వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. గురువారం వజ్రకరూరు మండల పరిధిలోని పందికుంట తండాలోని ఛత్రి నాయక్,రాము నాయక్, నాగరాజు నాయక్‌లు ఇళ్లలోకి దారి లేకుండా చేశారని తెలుసుకున్న సాకే హరి తండాలో దారి విషయాన్ని పరిశీలించారు. అనంతరం వజ్రకరూరు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను ఆర్ఐ సతీష్‌తో చర్చించారు. మండల వ్యాప్తంగా దళిత గిరిజనుల భూ సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని తెలిపారు. గిరిజనులు భూ యజమానులతో కొనుగోలు చేసినప్పుడు దారి ఇచ్చి ఇప్పుడు లేదనడం సమంజసం కాదన్నారు. పందికుంట తండాలోని దారి సమస్యపై తహసీల్దార్ పర్యవేక్షణ చేసినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. గిరిజనులకు చెందిన రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బెంజిమన్, వెంకటేష్, రామకృష్ణ,సద్దానప్ప,చంద్ర కిరణ్,గోవింద నాయక్,శ్రీనివాస్ నాయక్ భూ బాధితులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఉరవకొండ మండలం నందు ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగానే ఉపాధ్యాయుల నుంచి సమస్యలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం ఎస్టీయూ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు శ్రీ శివయ్య చారి, మండల అధ్యక్షుడు మరియు రాష్ట్ర కౌన్సిలర్ సుగుమంచి సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, మండల నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ కాలనీ సభ్యత్వం జగదీష్‌కు అందచేత

విశాలాంధ్ర - అనంతపురం టౌన్: నగరంలోని బి.పార్వతమ్మ సీపీఐ శాఖ నుండి గురువారం అనంతపురం నగరంలో వికె మెమోరియల్ హాల్ నందు జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్‌కు రూ.15500లను అందజేశారు. పార్టీ సభ్యత్వం నెల ముందే అంద చేసినందున సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, పార్వతమ్మ కాలనీ శాఖా కార్యదర్శి మున్నా, సుందరరాజు,కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-శెట్టూరు: శక్తి యాప్‌పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ట్రైనింగ్ ఎస్సై సుమన్ తెలిపారు. గురువారం మండల పరిధిలో చిన్నంపల్లి జడ్పీ స్కూలు, మంగంపల్లి ఎంపిపి స్కూళ్లలో శక్తి టీం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ అంశాలు వివరించారు. శక్తి టీం సభ్యులు మాట్లాడుతూ శక్తి యాప్ డౌన్లోడ్, యాప్ వల్ల ఉపయోగాలు స్వీయరక్షణ ఎలా పొందాలి... తద్వారా ఎలా సేఫ్ అవుతామో చైతన్యం ఆపద సమయాలలో డయల్ 100/112 సేవలు ఎలా సద్వినియోగం చేసుకోవాలి ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు-అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ , సోషల్ మీడియా దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరక విత్తనాలు ఎరువుల విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పుట్లూరు: మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు, గిడ్డంగులపై ఏవో కాత్యాయిని నేతృత్వంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం శ్రీమతి పద్మజా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా మన గ్రోమోరు, లక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, భవాని ఫర్టిలైజర్స్ ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు, అమ్మకాల వివరాలు, గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ పద్మజా మాట్లాడుతూ దుకాణాల్లో లేబులింగ్ లోపాలు అనుమతి లేకుండా స్టాక్, ధరలో వ్యత్యాసాలు, గడువు ముగిసిన ఎరువుల నిల్వ తేదాలు ఉంటే సంబంధిత వారిపై తగిన చర్యలు తీసుకుంటామని. రైతులకు నాణ్యమైన, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు అందించడమే ముఖ్య లక్ష్యమన్నారు. భవిష్యత్తులో తనిఖీలు నియమితంగా కొనసాగుతాయనీ,రైతులు నాసిరకం, అనుమానాస్పద ఎరువుల విక్రయం గమనించినట్లయితే వెంటనే పుట్లూరు మండల వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-శెట్టూరు: క్షయ, టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కరియమ్మ పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలో ములకలేడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంపై గ్రామలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం క్షేత్రస్థాయిలో ఈ పరీక్షలో సంరక్షణ నిర్ధారణ అయితే టీబీ జబ్బులు రాకుండా ముంద స్తుగా వాడే మందులు అన్నీ కూడా ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వన్నూరమ్మ, ఆశ వర్కర్లు పద్మ, నాగమ్మ, పద్మావతి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పశువుల షెడ్లు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల, రాకెట్ల, ఇంద్రావతి గ్రామాల్లో గురువారం ఎంపీడీవో రవి ప్రసాద్ పశువుల షెడ్లు కంపోస్ట్ గుంతలు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న వీటిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి వ్యక్తిగత ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది, ఆ గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు కదలి రావాలి : గోవిందు

విశాలాంధ్ర -గుత్తి: డిసెంబర్ 26న జరగబోయే సభకు అధిక సంఖ్యలో కమ్యూనిస్టులు కదలి రావాలని గోవిందు పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో గురువారం పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ అధ్యక్షతన మండల కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ గోవిందు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.. డిసెంబర్ 26న జరగబోయే సభకు అధిక సంఖ్యలో కమ్యూనిస్టులు కదలి రావాలని పిలుపునిస్తూ సభ్యత్వాలను సమయానికి అందజేయాలని తెలిపారు. 100సంవత్సరాల కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న స్థూపాలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని నియోజకవర్గం ఇన్చార్జ్ గోవిందు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక నాయకులు రామదాసు, రమేష్ బాబు, నరసింహయ్య, మధుసూదన్, నజీర్,డేనియల్,ఆటో యూనియన్ నాయకులు రజక్, ఆర్.బి రామాంజనేయులు మహిళా నాయకురాలు మహమ్మదా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజు దంతాలను తప్పక శుభ్రం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పకుండా శుభ్రం చేసుకోవాలని వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, డాక్టర్ రాణి సంయుక్త సూచించారు. దత్తత గ్రామం గంగలకుంటలో గురువారం స్మైల్ బ్రైట్ - లివ్ బ్రైట్ అనే నినాదంతో అనంతపురం ఎన్ఎస్ఎస్-2 యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత ప్రత్యేక వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు, విద్యార్థులకు దంత సమస్యలపై పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ క్యాంప్‌లో మొత్తం 124 మంది గ్రామస్తులు, విద్యార్థులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె. భార్గవి, జి.రేష్మ పర్యవేక్షణలో జరిగగా మొత్తం 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. వృద్ధులను,విద్యార్థులను వైద్యుల వద్దకు తీసుకువెళ్లడంలో వాలంటీర్లు చేసిన సేవలను గ్రామస్తులు, వైద్యులు అభినందించారు.

విద్యార్థుల ప్రతిభతో ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: విద్యతోపాటు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎస్.వి.ఐ.టి కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం మిట్సుబా కంపెనీ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఉత్సాహభరితంగా జరగగా ఈసీఈ విభాగానికి చెందిన 27మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశ్రమల్లో అవసరాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు ఎంతగానో సహాయపడతాయని పేర్కొన్నారు.ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ విద్యార్థుల కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచే మైలురాయి అని ఎండి వి.రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి.విష్ణువర్ధన్ అభిప్రాయపడ్డారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె. రవికిశోర్, హేమసాగర్ ఉన్నారు.

రైతులకు అండగా టీడీపీ : ఉప సర్పంచ్

విశాలాంధ్ర - నార్పల: మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ రైతుల కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. రైతుల నూతన వ్యవసాయం కోసం డ్రోన్ల ద్వారా మందు పిచికారి చేసే యంత్రాన్ని సబ్సిడీ ద్వారా మంజూరు చేస్తున్నారన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలు సాగు చేస్తే పెట్టుబడులు అదుపులో ఉంటాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎప్పటికీ కూడా రైతే రాజుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు గ్రామం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకాంంతో రాయలచెరువు లయన్స్ క్లబ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య మెగా శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి దాదాపుగా 40 మందికి కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి ఇందులో 16మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ శెట్టి మాట్లాడుతూ మా క్లబ్ తరఫున ప్రతినెల ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ట్రెజరర్ అల్లా బకాష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, శేషానంద రెడ్డి, రామకృష్ణ, పాల్గొన్నారు.

కూడేరులో రైతన్నా మీకోసం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరులో రైతన్న మీకోసం ఇంటింటా కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వివిధ రకాల సంక్షేమ పథకాలు రైతులకు అందజేయడం జరుగుతున్నదని, వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో రైతులకు అందజేయ బడుతున్న పథకాల గురించి వివరించారు. బాటా వెంకటేశులు, జయప్రకాష్ గౌడ్, ఎద్దుల సుధాకర్, గొల్ల వెంకటేష్ యాదవ్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, అంకె బీమా, బత్తల శివ, ముట్టాల అక్కుల ప్ప, నిరంజన్,గండి రామాంజనేయులు,కొడిమి మలో బులు, నారాయణస్వామి రైతు సేవ కేంద్ర సిబ్బంది లక్ష్మీదేవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే పర్యవేక్షణ

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపును జిల్లాలో పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర పర్యవేక్షులుగా శాంపిల్ సర్వే టీమ్ డా.ఉషారాణి , డియల్ టీఓ గుంటూరు, డిపియంఓ సంజీవరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు, అశోక్ కుమార్, గురువారం అనంతపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇందిరాగాంధీ నగర్,అదిమూర్తి నగర్,వినాయక నగర్ పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటా సర్వే ను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి డాక్టర్ఉషారాణి, డియల్‌టిఓ డాక్టర్ జయలక్ష్మి,పలు సూచనలు చేశారు ముఖ్యంగా సర్వే నిర్వహించు సమయం లో ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేయాలని సూచించారు. కాళ్ళు, చేతులు తిమ్మర్లుఉన్న లేదా అనుమానిత స్పర్శ లేని మచ్చలు ఉన్న చో వారిని గుర్తించి వెంటనే సంబంధిత ఆసుపత్రికి పంపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు ,ఎయిడ్స్ టీబి నివారణ అధికారి డాక్టర్ జయలక్ష్మి స్థానిక వైద్య సిబ్బంది డా.గంగాధర్ రెడ్డి, , పీఎంఓ నాగన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-ఎల్లనూరు (పుట్లూరు) : పుట్లూరు మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు,గిడ్డంగులపై సహాయ వ్యవసాయ సంచాలకులు- పద్మజా, మండల వ్యవసాయ అధికారి కాత్యాయనిలు గురువారం ఆకస్మిక తనఖి చేపట్టారు. తనిఖీలలో భాగంగా మన గ్రోమోరు, లక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, భవాని ఫర్టిలైజర్ లలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు-అమ్మకాల వివరాలు, గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, నవంబరు 2025

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని డబురువారిపల్లి నందురైతన్న మీకోసం కార్యక్రమంలో మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఆదేశించిన పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన వివరించారు. ఇందులో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు, పాడి రైతులకు అండ ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తూ, వ్యవసాయంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, యాంత్రికరణ ఉపయోగించి, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లి రెట్టింపు ఆదాయాన్ని రైతులు పొందాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశాన్ని ఆయన వివరించారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ లో భాగంగా ప్రతి రైతుకు రెండవ విడతలో ?7000 జమ చేశామని రైతన్న మీకోసం ఇంటింటి కార్యక్రమంలో అందరి రైతులకు తెలియజేశామని వారు వివరించారు. రైతన్న మీకోసం ఏడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయా గ్రామాల సచివాలయ సిబ్బందికి సూచించారు.ప్రతిఫలంగా రైతు సంక్షేమం మరియు ఆర్థిక అభివృద్ధి వారు తోడ్పడేలా గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారు ఆయా గ్రామాల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్రం ఇంచార్జి - అనిల్ కుమార్‌తో పాటు సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామం యొక్క కూటమి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలలో నాణ్యత పాటించాలి

మున్సిపాలిటీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలి

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ, సంక్షేమ మరియు గురుకుల వసతి గృహాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలపై ఎంతో శ్రద్ధ చూపుతోందన్నారు. వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం బాగా ఉండేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా నందలి మున్సిపాలిటీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలన్నారు. ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని కళాశాలలు పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యా సంస్థలో మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని, ఇందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజాసానుకుల అవగాహనను పెంచేందుకు కూడా ఆయా శాఖల అధికారులు నిర్దేశిత లక్ష్యం మేరకు పనిచేయాలని సూచించారు. అనంతరం డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ కార్యక్రమాలు అమలుపై కూడా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హంతకుడు ప్రసాద్‌ను అరెస్ట్ చేస్తాం : ఎస్పీ

విశాలాంధ్ర-కదిరి: తలుపుల మండలం గరికిపల్లె గ్రామానికి చెందిన గంగాధర్ చంద్రకళ కుమారుడు హర్షవర్ధన్ (4)ను హత్య చేసిన ప్రసాద్ ను అరెస్ట్ చేస్తామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ హత్యకు సంబంధించిన విషయాలను వెల్లడించారు. నంబర్ పూలకుంట మండలం మరికొందన్న నంబర్ పూలకుంట మండలం మర్రి కొమ్మదిన్నె సమీపంలో బాలుని మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు. బాలుడి మేనమామ ప్రసాద్ కదిరి పట్టణం మూర్తిపల్లికి చెందినవాడని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఆడుకునే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తమ గ్రామాలలో కొత్త వ్యక్తులు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగేంద్ర పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్ నిర్వహణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రైల్వే గేట్ దగ్గర గల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం (ఎం ఆర్ సి) ఆవరణము లో డిసెంబర్ 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు సెటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు జి.కృష్ణ ప్రసాద్ (టీచర్), ఏ.రాజా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసక్తి గల సెటిల్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొనదలుచుకుంటే డిసెంబర్ 8వ తేదీ లోపల తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మ్యాచు ఉదయం ఆరు గంటలకు ప్రారంభమగునని తెలిపారు. అంపైర్లు, ఆర్గనైజేషన్ లదే తుది నిర్ణయం అని తెలిపారు. షటిల్ టోర్నమెంటులో మంచి ప్రతిభ ఘనపరిచిన వారికి మొదటి బహుమతి రూ.8వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.3వేలు, నాలుగవ బహుమతి రూ.2వేలు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9985256682 గాని 9573181307కు గాని సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని షటిల్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

తృటిలో తప్పిన ప్రాణాపాయం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని బీసీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై ఓ కారు అదుపుతప్పి పక్కనే నిలబడి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. గురువారం ధర్మవరానికి చెందిన డ్రైవర్ చంద్ర తన సొంత పనిపై పోతుకుంట బీసీ కాలనీ వద్దకు వెళ్లేందుకు బయలుదేరాడు. అక్కడ తన వాహనాన్ని నిలిపి ఇతర వ్యక్తులతో మాట్లాడుతున్న సమయంలో కారు దూసుకు రావడం గమనించి పక్కకు వచ్చేశాడు. దీంతో కారు ఢీకొని ద్విచక్ర వాహనం పూర్తిగా నుజ్జు అయింది. ప్రాణాపాయం తప్పడంతో అక్కడివారు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కదిరి: నేడు పట్టణంలో జరిగే ప్రజాదర్బార్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని 4,5,6,7, 8,31,వార్డులకు సంబంధించిన సమస్యలపై తెలుసుకోవడానికి ఎల్‌బిసి భవనం పక్కన మున్సిపల్ వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమానికి వచ్చే వారు అర్జీ రూపంలో వ్రాసుకొని దానికి ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్ అర్జీకి జత చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పోలీస్, విద్య, ఇరిగేషన్,విద్యుత్,వైద్య,మెప్మా,స్త్రీ శిశు సంక్షేమ అధికారులు హాజరు కావాలని సూచించారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎన్.సాయి వైష్ణవి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 21వ తేదీన అనంతపురంలోని ఆర్‌డీటీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచి అండర్ 19రాష్ట్రస్థాయి జూడో పోటీలకు తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా విద్యార్థిని ఎన్.సాయి వైష్ణవి ఎంపికయింది అని జీవన్ జ్యోతి ఉన్నత పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థిని ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు సత్యసాయి జిల్లా చిగిచెర్ల గ్రామంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.ఎంపికైన విద్యార్థినిని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత, కరస్పాండెంట్ సిస్టర్ రిస్సీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-చిలమత్తూర్: చిలమత్తూరు మండలం నూతన ఎంపీడీవోగా హరికృష్ణ బాలాజీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కుందుర్పి మండలం నుంచి బదిలీపై చిలమత్తూరుకు విచ్చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు నాయకులు కార్యకర్తలు అతనితో మర్యాదపూర్వకంగా కలసి పూల మాలలు వేసి సత్కరించారు. మండలంలో అన్ని పంచాయతీలలో అభివృద్ధి దిశగా పయనించేలా కృషి చేస్తానని ఎంపీడీవో పేర్కొన్నారు.

ధర్మవరం కోర్టుకు ఏజీపీగా లాయర్ సుబ్బారావు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు ఏజీపీగా (అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్) ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు లాయర్ గా విధులు నిర్వహిస్తున్న వీరిని నియమించారు. ఇకనుంచి లాయర్ సుబ్బారావు న్యాయవాదిగా సివిల్ అండ్ క్రిమినల్ కేసులందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయనున్నారు. ఈ నియామకంపై ధర్మవరం న్యాయవాదులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర - గాండ్లపెంట: మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గురువారం 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను రైతులకు పంపిణీ చేశారు. మొత్తం 100బ్యాగులను ఒక్కొక్కదానిని కేవలం రూ.555 రూపాయలకే అందిస్తూ వందమంది రైతులకు లబ్ధి చేకూర్చారు. మండల పశువైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. 50 శాతం సబ్సిడీతో దాణాను పొందే అవకాశం రైతులకు ఉపశమనం కలిగించిందని వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చెన్నకేశవులు నాయక్, మండల టిడిపి నాయకుడు అక్రమ్ భాష, బీజేపీ నాయకుడు వెంకటేష్ నాయక్, సర్పంచ్ శివప్ప నాయుడు, చిన్నోడు, కృష్ణా నాయక్,మండల సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

పసివాడి ప్రాణం తీసిన మామా

విశాలాంధ్ర-తలుపుల: అభం శుభం తెలియని ఆ బాలుడుపై కిరాతకంగా వ్యవహరించిన మేనమామ పైసల్ కోసం పసివాడు ప్రాణం తీసిన మేనమామ నవ మాసాలు మోసిన ఆ తల్లి కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు గ్రామంలో విచాయ ఛాయలు అలముకున్నాయి. ఒక్కగానే ఒక కొడుకు హత్యకు గురి కావడంతో తండ్రి బాధ రోదన విలవిల తలుపుల మండల పరిధిలోని ఓబుల్ రెడ్డి పల్లి పంచాయతీ గరికిపల్లి గ్రామంలో నివసిస్తున్న గంగాధర చంద్రకళ భార్యాభర్తలు ఇరువురు కలిసి తమ గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. వీరికి పది సంవత్సరాల కుమార్తె నాలుగు సంవత్సరాల కుమారుడు కలరు. ఎంతో ఆనందంగా వారి కుటుంబం జీవనం సాగిస్తూ ముందుకు వెళుతూ ఉన్నారు వెళ్తూ ఉండేవారు అనుకోని సంఘటన ఆ కుటుంబంలో రోదన మిగిల్చాయి వివరాలకు వెళ్తే కసాయి రూపంలో మేనత్త భర్త మేనమామ అయిన తమ్మకుంటా ప్రసాద్ 41 కదిరి రూరల్ మూర్తి పల్లి ఆయన గరిక పల్లి గంగాధర చెల్లెలను వివాహం చేసుకున్నారు. ఆయనకు కుమారుడు బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ ఉన్నవారు బామ్మర్ది ఆయన గంగాధరును తనకు ఆర్థిక సహాయం చేయాలని పలుమార్లు కోరగా తనకు స్తోమత ఉన్నంతలో పలు దఫాలు నగదు రూములో అందజేసేవారు. అందులో భాగంగా తరచూ గరికిపల్లికి రాకపోకలు సాగిస్తూ ఉన్నాడు అందులో భాగంగా బుధవారం ఆ గ్రామానికి చేరుకున్నారు. ఇంట్లో పిల్లవాడు లేదని తెలపడంతో ఇప్పుడే అంగన్వాడి కేంద్రానికి వెళుతూ ఉంటాడని ఇంట్లో తల్లిదండ్రులు తెలపగా నేను పిల్లవాని చూడాలంటూ సూచించడంతో తల్లిదండ్రులు తన పెద్ద కుమార్తెతో అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పిల్లోని తీసుకురావాల్సిందిగా తెలియజేయడంతో తన పెద్ద కూతురు అంగన్వాడి కేంద్రం వద్దకు వచ్చి వెళ్లి తమ తల్లిదండ్రులు పిలుస్తున్నారంటూ ఆ పిల్లవాని అంగన్వాడి కేంద్రం నుంచి తన ఇంటికి తీసుకొచ్చారు కాగా ఆ క్రమంలో ఇంటికి వచ్చిన మేనత్త భర్త మేనమామ తముకుంట ప్రసాద్ తన ద్విచక్ర వాహనం మీద ఊరంతా కలియుగ తిరుగుతూ తిన బండ్రాలు తినిపిస్తూ తిరుగుతూ ఉండేవారు పథకం ప్రకారం ప్రసాదు ఆ గ్రామ శివారులో హత్య చేయాలని భావించారు కాగా అక్కడ చుట్టుపక్కల గ్రామస్తులు పొలాల్లో ఉన్నందున ఇక్కడ నేనేం చేయలేను అంటూ తిరిగి తన ఇంటి వద్ద తన బామ్మర్ది ఇంటి వద్దకు వచ్చి పిల్లవాని ఇంట్లో వదిలేశారు అంతటితో ఆగకుండా నేను ఊరికి వెళ్లొస్తాను అంటూ తిరిగి గ్రామానికి చేరుకున్నారు. తల్లిదండ్రులు తమ పనులు నిమిత్తం ఉండగా గమనించిన ప్రసాద్ పథకం ప్రకారమే ద్విచక్ర వాహనం మీద తీసుకెళ్లాడు. పిల్లవాడు ఆచూకీ కోసం తల్లిదండ్రులు గ్రామస్తులు ఊరంతా గాలింపు చర్యలు చేపట్టారు. పిల్లవాడు ఎక్కడ ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు తమ బాలుడు కనపడలేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రసాద్‌పై అనుమానం వచ్చిన తల్లిదండ్రులు గట్టిగా మందలించడంతో అమాయకంగా అమాయకంగా సమాధానం చెప్పి దాటివేశారు. ఫిర్యాదు తీసుకున్న స్థానిక పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా నంబల పూలకుంట మండల పరిధిలో మరకలు దీన్ని జవ్వల గ్రామ మధ్య ప్రాంతంలో బాలుడు శివమై తేలాడు. కదిరి రూరల్ సి నాగేంద్ర నల్లచెరువు ఎస్ఐ మక్బూల్ భాష నంబూల పూలకుంట ఎస్సై వలి భాష స్థానిక తలుపుల పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా నంబుల పూలకుంట జౌకల ,మరక ముదిన్నె రోడ్డుకు 200మీటర్ల అటవీ ప్రాంతంలో హర్షవర్ధన్ మృతదేహం ఆచూకీ లభమైంది. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆ ప్రాంతానికి చేరుకొని మితజీవిగా ఉన్న తన కుమారుని చూసి కన్నీరు మున్నేరుగా విలపిస్తుంటే గ్రామస్తులు వారిని అదుపు చేయలేక చేయడం ఎవరి తరం కాలేదు. అనంతరం ముడత దేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కదిరి రూరల్ ఎస్పీ సతీష్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

కొవ్వొత్తులతో నిరసన : సీపీఐ

పరిధిలో ఉన్న గరికిపల్లి గ్రామానికి చెందిన అభం శుభం తెలియని పసి బాలుడిని హత్య చేసిన తమ్ముతక ప్రసాద్‌ను తక్షణమే పోలీసులు బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని మండల కేంద్రంలో సీపీఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య మాట్లాడుతూ అభం శుభం తెలియని ఆ పసికందును హత్య చేయడం దారుణమన్నారు. ఏమైనా భేద అభిప్రాయాలు ఉంటే ఆ కుటుంబం పెద్దలతో కలిసి చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఇలా హత్యలు చేయడం అటవీక చర్యగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు హాస్సాన్, సిద్దయ్య, ప్రజా సంఘం నాయకులు ఎద్దుల రాముడు, రవి,రాజశేఖర్, పవన్, అమర్నాథ్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, బాబావలి,,డ్రైవర్ అసోసియేషన్ అసోసియేషన్ సభ్యులు భవన కార్మికులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యార్థినికి ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం అయిన పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు"రాష్ట్ర స్థాయి వ్యాస రచన - 2025" పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. డిగ్రీ స్థాయిలోని విద్యార్థులకు "నన్ను నేను మార్చుకుంటే ప్రపంచం మారుతుంది "అనే అంశం కేటాయించి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం లోని స్థానిక కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు పలు బహుమతులు పొందారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో ప్రథమ సంవత్సరం బి.ఏ చదువుతున్న పి. నీరజ ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాలల వారీ గా ఇంగ్లీష్ మీడియంలో సి. భాను ప్రకాష్ బీ.కాం తృతీయ సంవత్సరం ఎస్. దూద్ పీర్ బీ.కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు రావడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా తెలుగు మాధ్యమం లో చదువుతున్న ఎస్ .అలేఖ్య బి.ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థినికి ప్రథమ బహుమతి పొందారని తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులకు అధ్యాపక , అధ్యాపకేతర బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మండలంలో జనసేన ప్రభంజన చేరికలు

విశాలాంధ్ర - పరిగి : జనసేన ప్రభావం మరింతగా పెరుగుతున్న నేపథ్యంలో పరిగి మండలంలో 50 మంది నాయకులు జనసేనలో చేరారు. జనసేన ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, ఏహెచ్‌యుడిఏ. చైర్మన్ టిసి. వరుణ్ సమక్షంలో పరిగి జిల్లా జాయింట్ కార్యదర్శి మోద శివ ఆధ్వర్యంలో 108 నరసింహమూర్తి, శ్రీధర్, జగదీష్, ప్రసన్న, సంజీవరాయప్ప, రాము, కె.నారాయణప్ప, ఓబులేష్, నాగభూషణ, రాము, జయరామప్ప, నవీన్ రెడ్డి తదితరులు పార్టీ కండువాలు ధరించి అధికారికంగా జనసేనలో చేరారు. సప్తగిరి సర్కిల్ జనసేన కార్యాలయంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం పరిగి మండలంలో జనసేన బలాన్ని మరింతగా చాటిచెప్పింది. జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్‌లు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

మానవత్వం చాటుకొన్న హలుకూరు కాంతరాజు

ప్రమాద క్షతగాత్రులను అంబులెన్సు ద్వారా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర - మడకశిర : అర్ధరాత్రి 2 గంటల సమయంలో తుంకూర్ బెంగళూరు జాతీయ రహదారి మధ్యలో జరిగిన రోడ్ ప్రమాదంలో ఇద్దరు చావు బతుకులో ఉన్నవారిని అసమయంలో అటుగా వెళ్లుతున్న వైకాపా నాయకులు హలకూరు కాంతరాజు అంబులెన్సుకు ఫోన్ చేసి వారిద్దరినీ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకొన్నారు.అర్ధరాత్రి సమయం లో తమాకెందుకు లే అనుకోని వెళ్లేవారు ఒక ఎత్తు అయితే అక్కడ జరిగిన సంఘటనను అసమయంలో మొబైల్‌లో వీడియో చేయడము ఫోటోలు తీయడం చేస్తుంటారు. కాని హలకూరు కాంతరాజు మాత్రం అలాంటి సమయంలో వాళ్ళు ఎవరో ఏ ప్రాంతం తెలియదు అయినా కూడా దగ్గరుండి అంబులెన్స్ కి ఫోన్ చేసి తన స్నేహితులను పిలిపించుకుని చావు బతుకులో ఉన్న వాళ్ళిద్దరినీ హాస్పిటల్‌కి తరలించి అడ్మిన్ చేయించారు.ఈ రోజుల్లో ఇతరుల కోసం పది రూపాయలు ఖర్చు పెట్టాలన్న వందసార్లు ఆలోచిస్తారు. కాని హలకూరు కాంతరాజు అలా ఆలోచించకుండా వారి చికిత్సల కోసం రూ.2 లక్షలు ఆసుపత్రిలో డిపాజిట్ చేసి తర్వాత పోలీసులకు పిలిపించుకుని వాళ్ల సహకారంతో తల్లిదండ్రులకు బంధువులకు ఫోన్ ద్వారా విషయం చెప్పి మానవత్వం చాటుకొన్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అయన అందించిన సేవలను కొనియాడుతున్నారు.

రోడ్లపై మురుగునీరు తక్షణమే నివారించండి



విశాలాంధ్ర-బుక్కపట్నం: బుక్కపట్నం గ్రామంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ మెయిన్ రోడ్డులో మరియు పురాతన శివాలయం పరిసర ప్రాంతాలలో ప్రధాన రహదారి మీదుగా కొంతమంది గృహస్థులు తమ ఇళ్లలోనుండే మురుగునీరు, పాత్రల కడిగిన నీరు, బట్టలు ఉతికినవి, తదితర మురుగు నీటిని నేరుగా గ్రామ రోడ్డుపైనే పారబోస్తున్నారని వీటిని అరికట్టాలని ఎంపీడీవో శ్రీనివా సులకు పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు వినతిపత్రం సమర్పించారు. దీని వల్ల రహదారులపై నీరు ఎప్పుడూ నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. వాహనదారులు జారి పడే ప్రమాదం, పిల్లలు, వృద్ధులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రోడ్లపై ఇలాంటి మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల పెరుగుదల ఎక్కువై, జ్వరం, వైరల్ వ్యాధులు, చర్మ వ్యాధుల ముప్పు పెరుగుతోందని అన్నారు. మురుగునీరు రోడ్డుపైకి రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని, గ్రామంలో ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

రైతులకు ఉలువలు పంపిణీ

విశాలాంధ్ర-అమరాపురం: మండలంలోని తమ్మడేపల్లి రైతు సేవ కేంద్రం నందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం ఉలవలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ వీలైనంత మంది రైతులకు ఉలువలు ఇచ్చే విధంగా చూడమని తెలిపారు. నాగవంపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి వ్యవసాయ అధికారి మంజునాథ్ రైతు సేవా కేంద్రం అధికారులు శాఫియా, మహాలక్ష్మి, మోహన్, మండల నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల సేవాకార్యం



విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని గాజులపల్లి కూడలి లోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో శ్రీ విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధినేత మస్తాన్ వలి, సతీమణి సమిఉన్నీసా ఆధ్వర్యంలో గురువారం సేవాకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్దలను గౌరవించడం, ఆపదలో ఉన్నవా రికి తోడ్పాటు అందించాలనే సందేశాన్ని విద్యార్థుల్లో నాటేందుకు ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందన్నారు. ఆశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్,బెడ్‌షీట్స్, రైస్ బ్యాగ్‌తో పాటు ఇతర అవసరమైన వస్తువులను ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి కి అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ లవీణా, ఇంచార్జ్ చంద్రమోహన్, అరుణ, ఉపాధ్యాయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సోలార్ సెక్యూరిటీ గార్డ్ మృతి

విశాలాంధ్ర - గుడిబండ : మండలంలోని కరికెర గ్రామానికి చెందిన చంద్రప్ప రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వివరాల మేరకు.. కరికెర గ్రామానికి చెందిన జూలప్ప కుమారుడు చంద్రప్ప మడకశిర మండలంలోని నీలకంఠాపురం గ్రామంవద్ద ఉన్న సోలార్ ప్లాంట్‌లో గురువారం విధులు నిర్వహించి తన స్వగ్రామానికి తిరిగి వెళ్తున్న సమయంలో బూదిపల్లి గ్రామం సమీపంలో అకస్మాత్తుగా కుక్క తన ద్విచక్ర వాహనానికి అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వాటర్ ట్యాంకును ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు.

ప్రాజెక్టు లక్ష్యం అనేది ఒక మంచి ప్లాట్‌ఫారం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రాజెక్ట్ లక్ష్యము అనేది ఒక మంచి ప్లాట్ఫారం అని ఎంపీడీవో సాయి మనోహర్, ఎంఈఓలు రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో యంగ్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో సాయి మనోహర్, ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి నుంచి స్కిల్స్ డెవలప్ చేసుకొనుటకు దానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రాజెక్ట్ లక్ష కింద చేస్తున్నటువంటి ఈ కార్యక్రమం విద్యార్థుల నాయ కత్వ లక్షణాలను కమ్యూనికేషన్ స్కిల్‌ని ఆత్మవిశ్వాసాన్ని పెంచు తుందని తెలిపారు. ప్లాస్టిక్ పొల్యూషన్ పైన, ఎంజె పిపాఠశాల విద్యార్థులు చక్కగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల నష్టాలు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ప్రజల్లో తీసుకురావాల్సిన చైతన్యం గురించి చక్కగా మాట్లాడడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి ఎంజెపి రేగాటి పల్లి విద్యార్థులు రెండవ బహు మతి, కేజీబీవీ మోటుమర్ల విద్యార్థులు మూడో బహుమతి, చిగిచెర్ల విద్యార్థులు గెలుచుకోవడం జరిగింది అని తెలిపారు. వీరందరికీ ఎంపీడీవో,ఎంఈఓలు బహుమతి ప్రధానం చేశారు. ఏడి.నబి రసూల్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు అందించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కదిరి: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని ఎంపీడీవో పోలప్ప పేర్కొన్నారు.గురువారం రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్లపల్లిలోని ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ పనుల కోసం. సచివాలయానికి వచ్చే వారి సమస్యలను సంవదానంగా విని సేవలు అందించాలని కోరారు.విధి నిర్వహణలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 28, నవంబరు 2025

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: డిసెంబర్ 10, 11వ తేదీలలో అనంతపురం నగరంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య రాష్ట్ర నాయకులు జగదీష్ ,పట్టణ నాయకులు మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం పోతలయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలో పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచాలని, జీవో నెంబర్ 77ను రద్దుచేసి ఉన్నత విద్యను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఏఐఎస్బి అనేది సోషలిజం శాంతి అభ్యుదయం లక్ష్యాలతో వేయి 1951 జూన్ 25న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఏర్పాటుచేసిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఏఐఎస్బి పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. కావున విద్యార్థులందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు.

ధర్మవరం విద్యార్థులకు 'వేతన సేవ'

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 1800 మంది 10వ తరగతి విద్యార్థుల %రాజ% పబ్లిక్ పరీక్షా ఫీజును పూర్తిగా తన వ్యక్తిగత నెలజీతం నుంచే భరించనున్నట్టు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. మొత్తం రూ. 2,34,000ను విద్యార్థుల పరీక్షా ఫీజుల కోసం సమర్పిస్తూ, విద్యా ప్రోత్సాహానికి ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారో మరోసారి ప్రజలకు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఐ.ఏ.ఎస్. కి అధికారిక లేఖను పంపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల వివరాలు, పరీక్షా ఫీజులను జమ చేయాల్సిన ప్రభుత్వ బ్యాంకు ఖాతా సమాచారం, అలాగే తుది ధృవీకరించిన పరీక్షా ఫీజు మొత్తాన్ని వెంటనే అందించాలని లేఖలో కోరుతూ, ఎలాంటి ఆలస్యం లేకుండా విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేరేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. మంత్రి ఈ నిర్ణయం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఉపశమనం కలిగించనుంది. చదువులో ఉన్నత లక్ష్యాలు సాధించాలనే విద్యార్థుల ఆశయాలకు ఇది మరింత బలాన్నిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణానికి అండగా నిలబడాలనే తపనతో సత్య కుమార్ యాదవ్ తీసుకున్న ఈ చర్య, ధర్మవరం నియోజకవర్గంలోని విద్యాభివృద్ధి, సామాజిక సేవ, ప్రజాసంక్షేమ లక్ష్యాలకు మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది.

అన్నదానం దైవ సేవతో సమానం

యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదానం దైవ సేవతో సమానమని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, సహకార దర్శి గర్రె రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 280మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు ఎంపీ రమణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ యువర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తిని ఇస్తాయని తెలిపారు. అందరూ సేవా గుణమును అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై కే శ్రీనివాసులు, కౌన్సిలర్ కెతా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గిరిజన సంక్షేమాధికారి సస్పెండ్‌పై ఖండన

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలో గల ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల యందు ఫుడ్ పాయిజన్ జరిగిందని కొన్ని వార్త పత్రికలలో వచ్చిన కథనం మేరకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రామ్ ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం జరిగింది.గురువారం ఈ సంఘటనను శ్రీ సత్యసాయి జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సంఘం అధ్యక్షులు రఘునందన్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరంట్ల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది మధ్య ఉన్న అసమానతల వల్ల, భేదాభిప్రాయాలు వల్ల వాస్తవాలను దాచడం జరిగిందని ఆరోపించారు. హాస్టల్లో అన్ని సవ్యంగా సక్రమంగా పరిశుభ్రతతో కూడినటువంటి ఆహార పదార్థాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. అయితే సిబ్బంది మధ్య ఉన్న విభేదాల వల్ల వాస్తవాలను దాచి, జిల్లా అధికారిని బలి చేయడం జరిగిందన్నారు. ఈ సస్పెండ్ ను గిరిజన సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సస్పెండ్ విషయంలో నిజా నిజాలు నెగ్గు తేల్చి న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, సహాయ కార్యదర్శి సత్యనారాయణ మరియు సంఘం సభ్యులు దుర్గాప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

గామాల్లో.. రైతన్నా మీ కోసం

మండల వ్యవసాయ అధికారి నాగరాజు

విశాలాంధ్ర - అగళి :మండలం లోని నరసంబూది,రావుడి, ఆర్ జి పల్లి గ్రామాల్లో గురువారం వ్యవసాయ ఇతర అనుబంధ శాఖల అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వ్యవసాయ, ఉద్యానవన ,పట్టు,పాడి పరిశ్రమ శాఖలలో రైతులకి గల వివిధ రకాల పథకాలు, ప్రోత్సహకాలను వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన పంచసూత్రాలు లినీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతులి అనే ఐదు సూత్రాల గురించి రైతులకు వివరించారు.ఈ పంచసూత్రాలు పాటిస్తూ,ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలు ప్రోత్సాహకాలు పొందడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకుని నాణ్యమైన అధిక దిగుబడి సాధించి అధిక రేట్లకు అమ్ముకుని అధిక లాభం పొందే అవకాశం ఉందని ఈ పద్ధతులను రైతులు అవలంబించి అధిక ఆదాయాన్ని పొందాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జిపల్లి సర్పంచ్ సన్నమ్మరంగయ్య, రైతులు ప్రజాప్రతినిధులు రైతు సేవా కేంద్ర సిబ్బంది శివ కుమార్, కృష్ణమూర్తి, ప్రశాంత్ కుమార్,లు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో ఉన్న రైతు సేవా కేంద్రం లో యాడికి టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఆధ్వర్యంలో వ్యవసాయ సిబ్బందితో కలిసి గురువారం రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం రైతుల ఇంటి వద్దకెళ్లి రైతులతో ఆదినారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసే ఐదు విధివిధానాలతో కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంటల మార్పిడి పాటించాలని రైతులకు తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్న దాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో 146 లక్షల 86 వేల 838 మంది రైతు కుటుంబాలకు 6310 కోట్లు కూటమి ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగలక్ష్మి, రాంబాబు, రామా నాయక్,తెలుగుదేశం నాయకులు తాంద్ర విక్రమ్ రాజశేఖర్ నాయుడు, మనోహర్ చౌదరి, దామినేని నరసింహ చౌదరి, మహమ్మద్ రఫీ, చిట్టపు చంద్రశేఖర్ రెడ్డి, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, ఉదయ్ కుమార్, రాఘ వేంద్ర, చంద్రశేఖర్, శ్రీనివాసులు నాయుడు, జె.సి. శంకర్, కోడూరు సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, వెంకటనాయుడు, రైతులు పాల్గొన్నారు.

రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు : రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించి లాభసాటి వ్యవసాయం చేయాలని ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం నోడల్ ఆఫీసర్ సుజాతశర్మ సూచించారు. రాప్తాడు మండలం హంపాపురం, రామినేపల్లి గ్రామాలలో గురువారం సాయంత్రం ఆమె జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, జేడిఏ ఉమామహేశ్వరమ్మ డీహెచ్ఓ ఉమాదేవి, ఏపీఎంఐపి రఘునాథ రెడ్డి, కెవికే శాస్త్రవేత్త మల్లేశ్వరి, అనంతపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్, రాప్తాడు తహశీల్దార్ విజయకుమారి, ఏఈఓ సుజిత, రైతు సేవ కేంద్రం సిబ్బంది పావనితో కలిసి పర్యటించారు. హంపాపురం గ్రామంలో రైతుల సాగు వివరాలు, పంటల దిగుబడి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు నందు సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు, దిగుబడి కోసం పాటించవలసిన పద్ధతులపై చర్చించారు. సాంకేతికతతో సాగు చేస్తున్న దానిమ్మ ద్రాక్ష పంటలను పరిశీలించారు. దానిమ్మ పంట సాగులో వాడుతున్న గ్రో కవర్, కలుపు నివారణకు వాడుతున్న వీడ్ మ్యాట్ల గురించి రైతులతో చర్చించారు. రైతులు ఎఫ్.పీ.ఓ గ్రూపులను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తమ పంటలను మార్కెటింగ్ సులభంగా మరియు లాభసాటి ధరలకు వ్యాపారస్తులకు విక్రయించుకోవచ్చని తెలిపారు.

ఘనంగా గోపుర కలశ స్థాపన, కుంభాభిషేక మహోత్సవం

విశాలాంధ్ర -హిందూపురం : పట్టణంలోనో టీచర్స్ కాలనీ నందు ఉన్న శ్రీ అచలేశ్వర దేవాలయంలో కలశ స్థాపన, మహా కుంభాభిషేక మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున గణపతి పూజ, శ్రీ అచలేశ్వర స్వామి కలశములకు మహా రుద్రాభిషేకం, గణపతి హోమం, నవగ్రహ హోమం, శ్రీ మృత్యుంజయ, నక్షత్ర ఆయుష్య హోమం, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి, అలంకరణ సేవ, మహా మంగళ హారతి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, శ్రీ అచలేశ్వర స్వామి వారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని, ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని కోరుకున్నారు. టీడీపీ నాయకులు భాస్కర్ (బాచి), శ్రీ అచలేశ్వర ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులు తోపాటు భక్తాదులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులు రైతన్న మీకోసం

విశాలాంధ్ర - పెనుకొండ: పెనుకొండ మండలంలోని బొజ్జిరెడ్డిపల్లి, శెట్టిపల్లి గ్రామాలలో రైతన్న మీకోసం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ రాము నాయక్ పర్యవేక్షించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రైతులకు రైతన్న మీకోసం కార్యక్రమం ఉద్దేశాన్ని తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడిఏ క్రిష్ణమీనన్ మండల వ్యవసాయ అధికారి కె సి చందన, మార్కెట్ డిఎం గీత, సెరికల్చర్ ఆఫీసర్ ఓబులేష్, ఏఈవో అశోక్ కుమార్, విఆర్ఓ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి పలువురు నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని రాంపురం పంచాయతీ, కొండపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టా బాలకృష్ణ చౌదరి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం స్వర్గస్తులైనారు, బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశానుసారం బాలకృష్ణ చౌదరి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాంపురం సర్పంచ్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సిద్దయ్య, కుమార్, తిప్పన్న, రామకృష్ణారెడ్డి, రాజగోపాల్, అంజి, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రాంపురం గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

భక్తిశ్రద్ధలతో దేవి గ్రామోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో గురువారం రాత్రి ఈశ్వరమ్మ దేవి గ్రామోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాల ధారణ ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ విజయలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ-1 విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, వైఎస్ఆర్సీపీ శింగనమల నియోజకవర్గం సమయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ గురువారం ఎగువపల్లి గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి భర్త రవి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,విజయలక్ష్మి ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.అదే గ్రామానికి చెందిన ఎంపీఈఓ,కొట్టాల లక్ష్మీనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను డాక్టర్ సాకే శైలజనాథ్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రైతు విభాగ అధ్యక్షులు వై నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, ప్రజా ప్రతినిధులు ,సర్పంచులు , ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వార్డ్ మెంబర్లులు, మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-శింగనమల: టీడీపీ గార్లదిన్నె మండలంలోని మర్తాడు గ్రామ టీడీపీ నాయకులు కలిసి తెలుగుదేశం పార్టీ గార్లదిన్నె మండల కన్వీనర్‌గా రెండవసారి ఎన్నికైన జానకొండ రంగనాయకులు (పాండు)ని కలిసి శాలువా, పూలదండలతో, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్తాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, గార్లదిన్నె మండలం మాజీ కన్వీనర్ గోరకాటి వెంకటేష్. ఐటిడిపి మండల అధ్యక్షుడు మదమంచి శ్రీధర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల శ్రీనివాసులు. మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆవుల సురేష్. వార్డ్ మెంబర్ రాము. నల్లాని తాతయ్య. గంట సుబ్బన్న, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహం కోసం భూమి పూజ

విశాలాంధ్ర - విడపనకల్లు : మాళాపురం గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ప్రజలు సంఘటితంగా పాల్గొన్నారు. భూమి పూజ ద్వారా విగ్రహ నిర్మాణానికి పునాది వేయడం ద్వారా పుణ్య కార్యక్రమంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధిలో సాంస్కృతిక, ధార్మిక ప్రాధాన్యాన్ని సూచిస్తుంది. భూమి పూజ లో భాగంగా పూజారులు విభిన్న శాస్త్ర చింతనలతో పూజలు నిర్వహించారు, సర్పంచ్ మరియు గ్రామ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ ఘటన ద్వారా గ్రామంలో ఐక్యతతో పాటు సంప్రదాయ పట్ల గౌరవం పరిపుష్టి అవుతోందని తెలుసుకోవచ్చు ఈ విగ్రహం నిర్మాణం ద్వారా మాళాపురం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించడానికి తోడ్పడుతుందనీ గ్రామస్తులు భావిస్తున్నారు.

గాజులవారిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గాండ్లపెంట: తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గాజులవారిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బి. శాంతమ్మ, చామలగొంది సర్పంచ్ శివప్ప నాయుడు సమన్వయంతో ఈ శిబిరానికి ఏర్పాట్లు చేశారు. శిబిరంలో వివిధ విభాగాల వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించారు. వంద మంది ఓపీ సేవలు పొందగా, మెరుగైన చికిత్స కోసం తొమ్మిది మందిని తిరుపతికి తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని సర్పంచ్ శాంతమ్మ కుమారుడు ఆంజనేయులు నాయక్ పర్యవేక్షించారు.

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్స్‌కి ఉచిత కోచింగ్

జిల్లా అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : బీసీ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ బీసీ స్టడీ సర్కిల్ నందు బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని శ్రీ సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న ఆసక్తిగల బిసి అభ్యర్థులు 66 శాతం,ఎస్సీలు 20 శాతం, ఎస్టీలు 14 శాతం అభ్యర్థులు పుట్టపర్తిలోని బిసి సంక్షేమ శాఖ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ రమేష్ ను సంప్రదించి దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు. అభ్యర్థులకు డిసెంబర్ 3వ తేదీ వరకు పొడిగిస్తూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు సూచించారు. అభ్యర్థుల వివరాలు పరిశీలించిన తరువాత హాల్ టికెట్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే డిసెంబర్ 7వ తేదీన అనంతపురం జిల్లా నందు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు బీసీ వెల్ఫేర్ కార్యాలయం నందు దరఖాస్తులను పొందాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి కోరారు. అలాగే వివరాల కొరకు జూనియర్ అసిస్టెంట్ జి.రమేష్ ఫోన్ నెంబర్ 9989980701 ను సంప్రదించాలని కోరారు.

అరటి పంట తోటల పరిశీలన

ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలంలోని రాయలచెరువు, చందన, లక్ష్మంపల్లి గ్రామాల్లో అరటి రెండో పంట హార్వెస్టింగ్ జరుగుతున్న తోటలను ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి గురువారం సందర్శించారు. ప్రస్తుతంలోకల్ ట్రేడర్లు కిలో రూ.5-6, రూపాయలకు కొనుగోలు చేస్తుంటే ఐ.ఎన్.ఐ కమల్ ట్రేడర్స్ టన్నుకు రూ.7,500 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారని రైతులకు తెలిపారు. అనంతరం చందన గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఉమాదేవి సిగటోక ఆకు మచ్చ తెగులు లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. వ్యాధి మొదట పసుపు మచ్చలుగా ప్రారంభమై గోధుమరంగులోకి మారి ఆకులు ఎండిపోతాయని చెప్పారు. కలుపు నివారణ, నీటిపారుదల మెరుగుదల, సమయానుకూల పిచికారీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వి.హెచ్.ఏ జయలక్ష్మి, విఎ ఎ.పవన్ పాల్గొన్నారు.

దత్త నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలోని దత్త మహా యోగ పీఠంలో గురువారం దత్త నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యాహవచనం, ఋత్విగ్ వరణం, మంటపారాధనతో కార్యక్రమాలు మొదలయ్యాయి.అనంతరం గణపతి, నవగ్రహ పూజలు, కలశస్థాపన నిర్వహించారు. పీఠాధిపతి సురేంద్ర మహారాజ్ దత్త పాదుకలకు రుద్రాభిషేకం చేసి, ప్రాసన, రక్షాబంధనం, పంగవ్య మేళన కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత దత్త అష్టోత్తర శతనామావళితో పుష్పార్చన నిర్వహించగా,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగి విజయ్ కుమార్ మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన పెన్నాహోబిలం దేవాలయ మాజీ చైర్మన్ ముత్తులూరు అశోక్ కుమార్ సోదరుడు ఏడీసీసీ బ్యాంకు విశ్రాంతి ఉద్యోగి ముత్తులూరు విజయ్ కుమార్ బుధవారం రాత్రి అనారోగ్యంతో రాకెట్లలో మృతి చెందారు. ఈయన మృతి పట్ల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఎంపీపీ నర్సింలు, వైసిపి శ్రీనాథ్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు తేజనాథ్, సురేష్,ఓబన్న నాగరాజు, వడ్డే ఆంజనేయులు తదితరులు రాకెట్ల గ్రామానికి వెళ్లి సంతాపం తెలియజేసే నివాళులర్పించారు.

యాడికి సీఐ విఆర్‌కు పంపిన అధికారులు

విశాలాంధ్ర-యాడికి: యాడికి సీఐ ఈరన్నను అనంతపురం విఆర్‌కు పంపుతూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. సీఐ ఈరన్న పలు ఆరోపణలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఉన్నతాధికారులు పెద్దవడుగూరు రామసుబ్బయ్యకు యాడికి యుపిఎస్ సిఐ బాధ్యతలు అప్పగించారు